# తెలంగాణ ద్రోహి రేవంత్‌రెడ్డి

ఓదెల : తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మంథని : తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

- మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, దాసరి మనోహర్‌రెడ్డి
- రాజీవ్ విగ్రహం ఏర్పాటుపై వెల్లువెత్తిన నిరసనలు
- తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

గోదావరిఖని, సెప్టెంబర్ 17: సీఎం రేవంత్‌రెడ్డి సచివాలయం ఎదుట రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటుచేసి ఇక్కడిప్రజల మనోభావాలను దెబ్బతీసిన తెలంగాణ ద్రోహి అని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎదుట రాజీవ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంపై జిల్లాలో నిరసన వెల్లువెత్తాయి. కోరుకంటి చందర్ మంగళవారం గోదావరిఖనిలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. సీఎం వైఖరిని ఖండించారు. ఇక్కడ మున్సిపల్ కార్పొరేటర్లు పాముకుంట్ల భాస్కర్, బాదె అంజలి, కృష్ణవేణి, గాదం విజయ, నాయకులు నడిపెల్లి మురళీధర్‌రావు, బొడ్డు రవీందర్, అచ్చెవేణు, నారాయణదాసు మారుతి, సింహాచలం రత్నాకర్, చల్లగురుగుల మొగిళి, పిల్లి రమేశ్, జాహిద్‌పాషా, బొడ్డుపల్లి శ్రీనివాస్, జక్కుల తిరుపతి, చల్ల రవీందర్‌రెడ్డి, నీరటి శ్రీనివాస్, తోకల రమేష్, సట్టు శ్రీనివాస్, పోలాడి శ్రీనివాసరావు, అతారోద్దీన్, మహేందర్, కిరణ్, రాములు, కొమురయ్య, వెంకటేశ్, సంధ్యారెడ్డి, రామయ్య, రామరాజు, లక్ష్మి, అయిలయ్య, విజయలక్ష్మి, రమాదేవి, ఆదిలక్ష్మి ఉన్నారు.

**తెలంగాణ ప్రజల ఆకాంక్షను తుంగలో తొక్కిండ్రు : దాసరి**

పెద్దపల్లి, సెప్టెంబర్17: రాష్ట్ర సచివాలయం ఎదుట మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టి తెలంగాణ ప్రజల ఆకాంక్షను తుంగలో తొక్కారని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దపల్లిలోని ఆయ్యప్ప దేవాలయం చౌరస్తా వద్ద దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. రేవంత్‌రెడ్డి సర్కారు దుందుకుడు చర్యలతో ముందుకు పోతున్నదని, కక్షపూరిత రాజకీయాలు మంచిది కాదని హితవు పలికారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గంట రాములు యాదవ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, పార్టీ మండల ఇన్‌చార్జి బండారి శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు మార్కు లక్ష్మణ్, కౌన్సిలర్లు పూదరి చంద్రశేఖర్, రేవెల్లి స్వామి, పెద్దపల్లి పీఏసీఎస్ డైరెక్టర్లు మేకల కుమార్,ఈదునూరి జైపాల్, ఎం సమ్మయ్య, మాజీ వైస్ ఎంపీపీ ముత్యాల రాజయ్య, నాయకులు పెంచాల శ్రీధర్, సయ్యద్ మొబిన్, సలేంద్ర రాములు యాదవ్, తీగల సదయ్య, సంజీవ్‌రెడ్డి, గాండ్ల వెంకన్న, శ్రీనివాస్, పల్లె మధు, కముటం శ్రీధర్, ముత్యాల లక్ష్మణ్ గౌడ్, ఖాదర్, బొడ్డుపెల్లి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం**

మంథని, సెప్టెంబర్ 17: స్థానిక పాత పెట్రోల్ పంపు సమీపంలో తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ నేతలు పాలాభిషేకం చేశారు. ఇక్కడ బీఆర్ఎస్ నేతలు ఏగోళపు శంకర్‌గౌడ్, తగరం శంకర్‌లాల్, వేముల లక్ష్మయ్య, మిర్యాల ప్రసాద్‌రావు, పెగడ శ్రీనివాస్, కాయిత సమ్మయ్య, కనవేన శ్రీనివాస్, మంథని లక్ష్మణ్, ఆసీఫ్, ఇర్ఫాన్, రోడ్డ శ్రీనివాస్, వేల్పుల గట్టయ్య, గువ్వల రాజు పాల్గొన్నారు.

**ఓదెలలో..**

ఓదెల, సెప్టెంబర్ 17: ఓదెలలోని తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. నాయకులు పోలోజు రమేశ్, మ్యాడగోని శ్రీకాంత్‌గౌడ్, బోడకుంట నరేశ్, పల్కల నర్సింహా రెడ్డి, చింతం మొగిలి, వెంటకస్వామి, సదానందం, రవి, భిక్షపతి, శ్యామ్, శ్రవణ్, కుమార్ పాల్గొన్నారు.

**తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం**

కమాన్‌పూర్, సెప్టెంబర్ 17: సిద్ధిపల్లె జీపీ పరిధి శాలపల్లిలో బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. బీఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, యూత్ మండల అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్, మాజీ సర్పంచ్‌లు తాటి కొండ శంకర్, కొండ వెంకటేష్, ఆకుల గట్టయ్య, గుర్రం లక్ష్మీమల్లు, సాయికుమార్, జాబు సతీష్, బొల్లపల్లి శంకర్, కొలిపాక శంకర్, రామ్మూర్తి, సుధాకర్, మాటేటి కుమార్, రాజయ్య పాల్గొన్నారు.

**సీఎం వైఖరిపై నిరసనలు**

ధర్మారం,సెప్టెంబర్17: రాష్ట్ర సచివాలయం ఎదుట సీఎం రేవంత్ రెడ్డి మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడంపై నిరసనలు వెల్లువెత్తాయి. దొంగతుర్తిలో నంది మేడారం ప్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి, నంది మేడారంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహాకు పాలాభిషేకం చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమాల్లో ప్యాక్స్ వైస్ చైర్మన్ సామంతుల రాజమల్లు, నాయకులు ఎండీ సలామొద్దీన్, చొప్పరి చంద్రయ్య, ముత్యాల చంద్రశేఖర్, భారత స్వామి, రాసూరి రాజ్ కుమార్, బాలసాని లింగయ్య, మిట్ట తిరుపతి, దాడి సదయ్య, నాడెం శ్రీనివాస్, కూరపాటి శ్రీనివాస్, దేవి నళినీకాంత్, సంకరి రాజయ్య, బండి సురేశ్, బాలసాని తిరుపతి, మిట్ట సత్తయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అధ్వర్యంలో తెలంగాణ విమోచన వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ సీనియర్ నేత పూస్కూరు జితేందర్‌రావు, నంది మేడారం, దొంగతుర్తి, కమ్మర్‌ఖాన్‌పేటలో రాసూరి రాజ్ కుమార్, బాలసాని లింగయ్య, ఉప్పుల శ్రీనివాస్ జాతీయ జెండాలను ఎగుర వేశారు. పార్టీ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్, ఏఎంసీ మాజీ చైర్మన్‌లు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి,గుర్రం మోహన్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ఆవుల లత, నాయకులు కూరపాటి శ్రీనివాస్, నాడెం శ్రీనివాస్, దేవి నళినీ కాంత్,భారత స్వామి, పాక వెంకటేశం, సాన రాజేందర్,ఎండి అజాం బాబా,అజ్మీరా శ్రీనివాస్ నాయక్, గంధం తిరుపతి, మోకెనపల్లి రాజమ్మ పాల్గొన్నారు.

## స్థల పరిశీలన

ఓదెల, సెప్టెంబర్ 17: నాంసానిపల్లిలో అంబేద్కర్ విగ్రహా ఏర్పాటుకు అంబేద్కర్ సంఘం నాయకులు మంగళవారం స్థలాన్ని పరిశీలించారు. నాంసానిపల్లి ప్రధాన రహదారిలో సబ్ స్టేషన్ ఎదురుగా అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడానికి నిర్ణయించారు. విగ్రహాన్ని ఆసంపల్లి లక్ష్మి ఫౌండేషన్ ఆసంపల్లి శ్రీనివాస్ (వాసు) వితరణ చేయడానికి ముందుకు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నల్లాల రాంనర్స య్య, మామిడిపల్లి బాపయ్య, బొంకూరి మధు, మిట్టపల్లి కల్యాణ్, నల్లాల మధుకర్, మల్లయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## డీఎంహెచ్‌వోకు ఫిర్యాదు

పెద్దపల్లి టౌన్, సెప్టెంబర్17: పట్టణంలోని శ్రీసాయి నర్సింగ్ హోం దవాఖాన డాక్టర్ దుర్గారాణిపై చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్‌కుమార్‌కు దళిత వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బొంకూరి కైలాసం ఫిర్యాదు చేశారు. డాక్టర్ దుర్గారాణి నకిలీ పెషేంట్ల పేరిట సీఎంఆర్ఎఫ్ పొందారని ఫిర్యాదులో పేర్కొన్నారు. విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇక్కడ ప్రధాన కార్యదర్శి అంబాల నరేశ్, పట్టణ అధ్యక్షుడు కండే కరుణాకర్ ఉన్నారు.

## పెన్షన్ పెంపుపై ఎంపీకి వినతి

గోదావరిఖని, సెప్టెంబర్ 17: సింగరేణి రిటైర్డు ఉద్యోగుల పింఛన్ పెంపు కోసం రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహబూబాద్ ఎంపీ బలరాం నాయక్‌కు అధ్యక్షుడు దండంరాజు రాంచందర్‌రావు మంగళవారం వరంగల్‌లో వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఎంపీ పార్లమెంట్ శీతాకాల సమావేశంలో సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు హామి ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.

## ముదిరాజ్‌లకు ప్రాధాన్యమివ్వాలి

కోల్‌సిటీ, సెప్టెంబర్ 17: రామగుండం రాజీవ్ గాంధీ మున్సిపల్ కార్పొరేషన్, స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజ్ కులస్తులకు ప్రాధాన్యమివ్వాలని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్‌ను కోరారు. ఈమేరకు ఆసిఫాబాద్ జిల్లా పర్యటనకు వెళ్తున్న ఆయనకు మంగళవారం గోదావరిఖనిలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు చిట్టవేన ప్రశాంత్ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. స్థానిక ఇల్లందు అతిథి గృహంలో పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో మహిళా విభాగం అధ్యక్షురాలు గొలుసు జ్యోతి, రాష్ట్ర నాయకులు పల్లెబోయిన అశోక్, బల్ల సత్తయ్యతోపాటు కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి

కాల్వశ్రీరాంపూర్: పూజలు చేస్తున్న విశ్వకర్మలు, నాయకులు

పాలకుర్తి, సెప్టెంబర్17: బసంత్‌నగర్ కేశోరాం సిమెంట్ కర్మాగారంలో మంగళవారం విశ్వకర్మ జయంతి నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు ప్లాంట్‌హెడ్ శ్రీనివాస్‌రెడ్డి, హెచ్ఆర్‌హెడ్ పార్థసారథి స్వాగతం పలికారు. పర్మినెంట్ యూనియన్ అధ్యక్షుడు బయ్యపుమనోహర్‌రెడ్డి, వర్కింగ్‌ప్రెసిడెంట్ పర్భవేణిశ్రీనివాస్, ప్రధానకార్యదర్శి దాడి మహేశ్, జాయింట్ సెక్రెటరీ పోతుల ప్రసాద్, మాజీ ఎంపీపీ గంగాధర రమేశ్ గౌడ్, నాయకులు మహంకాళిస్వామి, రాజిరెడ్డి, డీ రాజమౌళి పాల్గొన్నారు. కర్మాగారంలో జరిగిన విశ్వకర్మ పూజల్లో కేశోరాం కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కౌశికహరి, ప్రధానకార్యదర్శి మాదాసు శ్రీనివాస్, మాజీ వైస్ఎంపీపీ ఎర్రం స్వామి, యూనియన్ నాయకులు బత్తినిసతీశ్ గౌడ్, కమలాకర్ రెడ్డి, ముల్కనూరి శ్రీధర్, వేల్పుల సంపత్, బైరి రామకృష్ణ, కాంపెల్లి సుధాకర్, మంత్రి రాంచందర్ పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్, సెప్టెంబర్17 : మండలంలోని అన్ని గ్రామాల్లో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీగాయత్రీ సమేత విశ్వకర్మ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమాల్లో బసవత్తుల రాజమౌళీశ్వరస్వామి, మాజీ ఎంపీపీలు గోపగాని సారయ్యగౌడ్, నూనేటి సంపత్, మాజీ జడ్పీటీసీలు వంగళ తిరుపతి రెడ్డి, లంక సదయ్య, నాయకులు సదానందం, ధరణి మణికంఠ, మియాపురం సతీశ్, బసవత్తుల జ్ఞానేంద్రచారి, ఆరెల్లి సుజాత రమేశ్, మల్లారెడ్డి ఉన్నారు.

ఓదెల, సెప్టెంబర్ 17: ఓదెల మండల కేంద్రంలో స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం జరిపారు. అనంతరం అన్న ప్రసాదం వితరణ చేశారు. స్వర్ణకార సంఘ నాయకుడు దేవరకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మారం,సెప్టెంబర్17: స్వర్ణ కారులు, మనుమయ, విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ భగవాన్‌డి జయంతిని స్వర్ణకారుల సంఘం భవనంలో ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సంఘ భవనంపై స్వర్ణకారుల సంఘం పట్టణ అధ్యక్షుడు ఎర్రోజు పృథ్వీజ శ్రీనివాస్ జెండా ఎగురవేశారు. అనంతరం మండల కేంద్రంలో బైక్ ర్యాలీ తీశారు. సంఘ భవనంలో అన్నదానం చేశారు. మనుమయ సంఘం అధ్యక్షుడు పాములపర్తి సత్యనారాయణ,విశ్వబ్రాహ్మణ సంఘం మండలాధ్యక్షుడు తాటి కొండ వెంకటేశం,నాయకులు పోలోజు రాజమౌళి, కట్ట శ్రీనివాస్,సింహరాజు తిరుపతి, చెన్నమల్ల రంగాచారి పాల్గొన్నారు.

జ్యోతినగర్, సెప్టెంబర్ 17: రామగుండం ఎన్టీపీసీలో యాజమాన్యం ఫైర్‌స్టేషన్, సర్వీస్ బిల్డింగ్‌లో పూజా కార్యక్రమాలు చేశారు. సర్వీస్ బిల్డింగ్‌లో విశ్వకర్మ విగ్రహ ప్రతిష్టాపన చేశారు ఇక్కడ అర్చకులు రాంపెల్లి వామన్‌శర్మ, ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్‌పాండు, ఆపరేషన్ అండ్ మెయింటెనీస్ జీఎం ఏకే త్రిపాఠి, ఉన్నతాధికారులు ఉన్నారు. ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లో బీఎంఎస్ అనుబంధ ఎన్టీపీసీ కార్మిక సం ఘ్ కార్యాలయంలో నాయకులు పూజలు నిర్వహించి విశ్వకర్మ జెండాను ఎగురవేశారు. ఇక్కడ కార్మిక సంఘ్ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి ఎన్ సాగర్‌రాజు, కోశాధికారి చల్ల సత్యనారాయణరెడ్డి, కొమురయ్య, తదితరులు ఉన్నారు. రామగుండంలోని రామునిగుండాల వద్ద 22వ డివిజన్ కార్పొరేటర్ కౌశిక లత ప్రత్యేక పూజలు చేశారు.

మంథని, సెప్టెంబర్ 17: విశ్వకర్మ జయంతి వేడుకలను విశ్వబ్రహ్మణులు మంగళవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో విశ్వబ్రహ్మణులు పాల్గొన్నారు.

ముత్తారం, సెప్టెంబర్ 17: అడవి శ్రీరాంపూర్‌లో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో పూజలు చేశారు. కేశన్‌పల్లి ప్రధాన బస్టాండ్ వద్ద పంచకుల వృత్తుల విశ్వబ్రాహ్మణులు జెండా ఎగరువేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, బీజేపీ మండల అధ్యక్షుడు బిరుదు గట్టయ్య కలసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ ఆకోజు రమేశ్, ఆకోజు అశోక్ చారి, కమ్మరి చక్రపాణి, అకోజు శేఖర్, సత్యనారాయణ, చిగురు విద్యాసాగర్, మద్దెల దివాకర్,తోపాటు తదితరులు పాల్గొన్నారు

## పనులు త్వరగా పూర్తి చేయాలి

పెద్దపల్లి, సెప్టెంబర్17: జిల్లా దవాఖానలో ఆర్‌బీఎస్‌కే సంబంధించి మంజూరైన డీఈఐసీ కేంద్రం ఏర్పాటుకు రిన్నోవేషన్ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ఎన్‌సీడీ సర్వే, ఆర్‌బీఎస్‌కే, ఇమ్యునైజేషన్ అంశాల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రమోద్ కుమార్, ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ రాజమౌళి, ఏడీహెచ్‌పీ డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, ఎంసీహెచ్ఐ ప్రోగ్రాం అధికారి డాక్టర్ కిరణ్, వైద్యులు శ్రీరాములు, హరికృష్ణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అమరుల విగ్రహాలు ప్రతిష్టించాలి

పెద్దపల్లి, సెప్టెంబర్17: నిజాంను ఎదిరించి పోరాడిన అమరులైన వారి విగ్రహాలు ఊరురా ప్రతిష్టించాలని స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం జిల్లా అధ్యక్షుడు బాలసాని వెంకటేశం కోరారు. జిల్లాకు చెందిన గట్టిపల్లి మురళి, మంథని తొలి ఎమ్మెల్యే జీ రాములు, మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. జిల్లాకు చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు ఎరబెల్లి రంగారావు, తానిపర్తి కాంతారావు, కాచే కమలాదేవిని సన్మానించారు. కార్యక్రమాల్లో వారసుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గట్టిపల్లి సంపత్ కుమార్, ప్రధాన కార్యదర్శి కోలా వెంకటేశ్వర్ రావు, కోశాధికారి వెలగందుల శ్రీనివాస్, పూదరి దత్తగౌడ్, గుల్లకోట శ్రీకాంత్, పెద్దన్న గౌడ్, దామోదర్ రావు, శీలం శంకర్, అనమల్ల కనకేష్, కే విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**గులుకోట శ్రీరాములుకు నివాళి**

మంథని, సెప్టెంబర్ 17: పట్టణంలోని పోస్టాఫీస్ ఎదురుగా ఉన్న మంథని మాజీ ఎమ్మెల్యే గులుకోట శ్రీరాములు విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మంథనిలోని ప్రముఖులు పాల్గొన్నారు.

## ఎల్వోసీ అందజేత

కమాన్‌పూర్, సెప్టెంబర్ 17: రొంపికుంటకు చెందిన గుండేటి శ్యామలకు రూ.1.50లక్షల ఎల్వోసీని మంత్రి శ్రీధర్‌బాబు మంజూరు చేయించారు. హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సహాయకులు శ్యామల కుటుంబ సభ్యులకు చెక్కు అందజేశారు.

## అనంత పద్మనాభస్వామి వ్రతం

సుల్తానాబాద్ రూరల్, సెప్టెంబర్ 17: నీరుకుళ్ల మానేటి రంగనాయక స్వామి ఆలయంలో మంగళవారం అనంత పద్మనాభస్వామి వ్రతం వైభవంగా నిర్వహించారు. దాదాపు 350 జంటలు కోటి వత్తులతో పూజలు చేశారు. కార్యక్రమంలో అర్చకులు గోవర్ధనాచార్యులు, రాజ్‌కుమారాచార్యులు, మాజీ సర్పంచ్ కోటగిరి విజేందర్ గౌడ్, నాయకులు పొన్నం చంద్రయ్య గౌడ్, అంజయ్య, రమేశ్ గౌడ్ ఉన్నారు.

## ప్రభుత్వం విమోచన దినం నిర్వహించాలి

కోల్‌సిటీ : సర్ధార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎన్‌సీపీ నాయకులు

పెద్దపల్లి టౌన్, సెప్టెంబర్17: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. విమోచన దినం సందర్భంగా మంగళవారం గుజ్జుల నివాసంలో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ 74వ, జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఇక్కడ నాయకులు మీస అర్జున్‌రావు, శిలివేరు ఓదెలు, ఠాకూర్ రామ్‌సింగ్, పల్లె సదానందం, పర్శ సమ్మయ్య, జంగ చక్రధర్‌రెడ్డి, క్రాంతికుమార్, సంతోష్, రవీందర్, ప్రకాశ్, కృష్ణమూర్తి, రాజవీరు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా బీజేపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు కావేటి రాజగోపాల్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రధాని జన్మదినాన్ని పురస్కరించుకొని స్ఫూర్తి మానసిక దివ్యాంగుల కేంద్రంలో పండ్లు, బ్రెడ్లు అందజేశారు. నాయకులు తంగేడ రాజేశ్వర్‌రావు, సంపత్‌రావు,రమేశ్, శ్రీకాంత్, సతీశ్, సాగర్, హరీశ్, శ్రీనివాస్, అంజి, సతీశ్, తదితరులు పాల్గొన్నారు.

**ఐఎఫ్‌టీయూ నిరసన సభ**

గోదావరిఖని, సెప్టెంబర్ 17: తెలంగాణ విద్రోహ దినంగా పాటిస్తూ గోదావరిఖని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో మంగళవారం నిరసన సభ ఏర్పాటు చేశారు. ఇక్కడ సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కే రాజన్న, ఇక్కడ ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఐ కృష్ణ, జిల్లా నాయకులు ఈ నరేశ్, నాయకులు బీ అశోక్, శంకర్, మల్లేశ్, మెరుగు చంద్రయ్య, దుర్గయ్య, కొమురయ్య, మొగిళి, రమేష్, తిరుపతి, ఎల్లయ్య, రవికుమార్, రాంకీ, ధర్మేంధర్, రాజేశం, నారాయణ, రాయలింగు, ప్రేమ్‌కుమార్, మల్లేశ్, జనార్ధన్, సదానందం ఉన్నారు.

ఫర్టిలైజర్‌సిటీ, సెప్టెంబర్ 17: శివాజి నగర్‌లోని బీజేపీ కార్యాలయంలో పార్టీ నాయకురాలు సోమారపు లావణ్య భరత మాత చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. ఇక్కడ బీజేపీ నాయకులు సుల్వ లక్ష్మీనారాయణ, పద్మ, శివరాం, సుధీర్, బూడిద రమేశ్, కిషన్‌రావు, సునీల్, శివ, సుధీర్, బీఎంఎస్ నాయకులు శ్యామ్, కుమారస్వామి, సతీష్, సంపూర్ణ, అపర్ణ, పావని ఉన్నారు.

కోల్‌సిటీ, సెప్టెంబర్ 17: ప్రజాపాలన పేరుతో సాయుధ పోరాటం, చరిత్రను వక్రీకరించిందని ఎన్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్‌యాదవ్ అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా గోదావరిఖనిలోని ఎన్సీపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు గోలివాడ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. సర్ధార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేశారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేశారు.కార్యక్రమంలో నాయకులు సుంకె రాజు, చెన్నూరి నాగరాజు, రాజ్‌కుమార్, శివకుమార్, మహేశ్, బల రాంరెడ్డి, సదానందం, భాస్కర్, సిద్ధం శ్రీధర్, రాంరెడ్డి, కన్నూరి రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి మండపాల్లో విప్ అడ్లూరి పూజలు

ధర్మారం,సెప్టెంబర్17: ధర్మారంలోని శ్రీరామాలయం ఎదుట శ్రీకృష్ణ యూత్ సభ్యులు, ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన గణపతి మండపాలను ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఉత్సవ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. ఆయన మండపాలో వినాయకుడికి పూజలు చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ లావుడియా రూప్లా నాయక్,డైరెక్టర్ కాంపెల్లి రాజేశం, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి, నాయకులు దేవి జనార్దన్, కొత్త నర్సింహం,పాలకుర్తి రాజేశం, ఎన్ఆర్ఐ ద్యాగేటి ఉదయ్ పాల్గొన్నారు. శ్రీక్రిష్ణ యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన మండపంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం రాత్రి భారీ గణపతి విగ్రహాన్ని ప్రత్యేక వాహనంలో నిమజ్జనానికి గోదావరి నదికి భక్తుల కోలాహలం మధ్య తరలించారు.

## సాయుధ పోరాట వార్షికోత్సవాలు ప్రారంభం

కోల్‌సిటీ, సెప్టెంబర్ 17: సీపీఐ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. స్థానిక భాస్కర్‌రావు భవన్‌లో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కలవేన శంకర్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అమరవీరుల స్తూపానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను పాఠ్య పుస్తకంలో చేర్చాలని, అమరులకు స్మృతి చిహ్నం ఏర్పాటు చేయాలన్నారు. కే.కనకరాజ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సదానందం, డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవీ రావు, కేంద్ర కార్యదర్శి కే.స్వామి, నాయకులు వేల్పుల నారాయణ, గోసిక మోహన్, గౌతం గోవర్ధన్, ఆరెల్లి పోశం, తాళ్లపల్లి మల్లయ్య, శంకర్, రమేష్‌కుమార్, మార్కపురి సూర్య, ప్రీతం, కరీం, చంద్రశేఖర్, ఓదమ్మ, రాజయ్య, రాంచందర్ పాల్గొన్నారు

## 'ఖని'లో గణపతి లడ్డూకు రూ.1.50లక్షలు

కోల్‌సిటీ, సెప్టెంబర్ 17: గోదావరిఖని లోని గణపతి లడ్డూ రూ.1.50లక్షలు పలికింది. నగరంలోని ప్రధాన వ్యాపార కేంద్రమైన లక్ష్మీనగర్‌లోని బోళ్ల బజారులో శ్రీ లక్ష్మీనగర్ మిత్ర మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో సోమవారం రాత్రి గణపతి లడ్డుకు వేలం పాట నిర్వహించగా, యైటింక్లయిన్ కాలనీ పట్టణంకు చెందిన కొక్కుల బలరాం రూ.1.50లక్షలకు పాడి దక్కించుకున్నాడు. ఐర్లాండ్ దేశంలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేస్తున్న బలరాం ఇటీవలనే ఇక్కడకు వచ్చారు. సోమవారం రాత్రి వినాయక మండపంలో వేలం పాటలో పాల్గొని గణపతి లడ్డూను అత్యధికంగా రూ.1.50లక్షలకు దక్కించుకున్నారు. అనంతరం నిర్వాహకులు లడ్డు ప్రసాదం అందజేశారు.

## పనుల పరిశీలన

జ్యోతినగర్(రామగుండం), సెప్టెంబర్ 17: రామగుండం రైల్వేస్టేషన్ ఎదురుగా ఇటీవల ప్రారంభమైన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను మంగళవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పరిశీలించారు. ఈ నిర్మాణానికి సమీపంలో అడ్డుగా నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాల నిర్మాణాలను తొలగించాలని సంబంధిత అధికారులకు సూచించారు. తద్వారా ఇక్కడ వర్తక, వాణిజ్య సంస్థలు మరింత అభివృద్ధితో చిరు వ్యాపారులు ఆర్థికంగా ఎదుగుతారన్న